


## కొత్త బంగారు లోకం..

# ఏంటంటే



**రాజమహేంద్రవరం-నవభూమి:** కొత్తబంగారు లోకం.. మీకు అవుతుంది సొంతం.. బంగారం కొనుగోలు చేయలేకపోతున్నామనే బాధెందుకు.. ప్రత్యామ్నాయం వచ్చేసిందండోయ్.. 24 క్యారెట్.. 22 క్యారెట్ బంగారు వస్తువులనే కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు.. అచ్చంగా బంగారంలా కనిపించే వెండిపై గోల్డ్ కోటెడ్ ఆభరణాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.. అదీ కొనలేరా.. ఇమిటేషన్ జ్యూయలరీ ఉండనే ఉందిగా.. మన బడ్జెట్ మేరకు అందమైన వస్తువులను తీసుకోవచ్చు.. అలంకరించుకోవచ్చు.. మనసును కుదుటపరచవచ్చు.. అదీ కాదంటారా.. ఒక ఏడాది ఆగారంటే.. ఏకంగా తులం రూ.20 వేలకే అచ్చంగా స్వచ్ఛమైన బంగారం కొనేయ వచ్చు.. అదెలాగంటారా.. సామాన్యులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం 9 క్యారెట్ గోల్డ్ అందుబాటులోకి తీసుకురానుంది.. ధర తులం రూ.20 వేల ఉండొచ్చని అంచనా.. ఇంకెం దుకు ఆలస్యం ఏ బంగారం కొంటారో ఆలోచించుకోండి మరి! బంగారంపై ఆకర్షణ ఎంత కొన్నా ఇంకా ఇంకా కొనాలనిపించేది బంగారం.. మోజు తగ్గదు.. ఆకర్షణ ఆగ దు.. ఆ మెరుపునకు చిక్కితే ఇక అంతే. ఎంతున్నా ఇంకా ఇంకా కావాలని పిస్తూనే ఉం టుంది..మహిళలకైతే పసిడి అంటే మహాపిచ్చి. ధనవంతు లకైతే ఇదో స్టేటస్ సింబల్.. పేదోళ్లకు అత్యవస రానికి ఆదుకునే వస్తువు..ఒక రకం గా చెప్పాలంటే పసిడి సుర క్షిత పెట్టుబడి సాధనం.. ఇం ట్లో ఆడపిల్ల ఉన్న తల్లిదం డ్రులైతే పిల్ల పెళ్లికి బంగారం కోసం ఎన్నో ఆశలు పెట్టుకుం టారు..ముందునుంచే కొంచె కొంచెం కొని కూడబెడతారు. ఇప్పుడా పసిడి పట్టపగ్గాల్లే కుండా పరుగెడుతోంది. రెండు నెల ల కిందట తగ్గినట్లే తగ్గి ఇప్పుడు ఆల్‌టైం హై రేటుకు ఎగబా కింది.దీంతో జిల్లాలో పసిడి అమ్మకాలు గణనీయంగా తగ్గిపో యాయి.ఈ తరుణం లో కేంద్రం కొత్తగా తేవాలనుకుంటోన్న 9 క్యారెట్ గోల్డ్‌పై సామాన్యులు ఆశలు పెంచుకున్నారు. మరి కొందరు పసిడి ప్రియులైతే పెరిగిన ధరలు భరించ లేక గోల్డ్ కోటెడ్ ఉన్న సిల్వర్ ఆభరణాలు కొంటున్నారు.అసలు బంగారు ఆభరణాలకంటే రెట్టింపు డిజైన్లు దొరుకుతున్నాయి. దీంతో వీటిని కొంటుండడంతో ఈ వ్యాపారం జోరందుకుంది.తగ్గి పెరిగిన ధర..కేంద్రప్రభుత్వం జూలైలో పసిడిపై కస్టమ్స్ ట్యాక్స్ తగ్గించ డంతో ధరలు ఒక్కసారిగా తగ్గాయి. గ్రాము రూ.6,900 నుంచి క్రమేపీ రూ.6,300 వరకు పడిపోయింది.దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్కసారిగా కొనుగోళ్లు పెరిగాయి. ఒక్క వారంలో కొనుగోళ్లు రూ.550కోట్ల వరకు జరిగాయి. బం గారం కొనుగోళ్లకు సంబంధించి వార్షిక ఫిక్సిడ్ డిపాజిట్లు ఏకంగా రూ.800కోట్ల వరకు వెళ్లాయి. అయితే గత నెలరో జులుగా బంగారం పరుగు పెడుతూనే ఉంది. రెండు రోజుల కిందట శుక్రవారం 22 క్యారెట్ల బంగారం ఏకంగా రూ.7,100 వరకు ఎగబాకింది. అటు ఆల్‌టైం గరిష్ఠానికి ధరలు పెరగ డంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కొను గోళ్లు సగానికి సగం పడిపోయాయి.సగానికి పడిపోయిన అమ్మకాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 1,200 వరకు బంగారు ఆభరణాల విక్రయ దుకాణాలున్నాయి. ఇందులో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, మండపేట, పెద్దాపురం పట్టణాల్లో అధికంగా ఉన్నాయి. వీటన్నింటిలో రోజుకు ధరలు తగ్గిన సమయంలో రూ.40 కోట్ల వరకు అమ్మకాలు జరిగేవి. సగటున ఒక్కో దుకాణం రోజుకు 225 గ్రాముల వరకు విక్రయించేవి. ఇప్పుడు రోజువారీ విక్రయాలు రూ.22 కోట్లకు పడిపోయాయి. ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ బంగారం దుకాణాలు అన్ని బ్రాంచ్‌లు కలిపి 50 వరకు ఉన్నాయి. వీటిలో సీజన్ సమయంలో రోజుకు రూ.55 కోట్ల వరకు విక్రయాలు జరిగేవి. ఇప్పుడు ధరాభారంతో రూ.33 కోట్ల వరకు జరుగుతున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పసిడి వర్తక సంఘం విశ్లేషించింది.సామాన్యుడికి బంగారం లాంటి కబురు..కపక్క బంగారం ధరలు భారీగా పెరిగి పోతూ సామాన్యుడు కొనుగోలు చేసే పరిస్థితి లేక పోయింది. మరోపక్క బంగారం విలువ అధికంగా ఉండడంతో వీటిని ధరించే మహిళలపై రోజు రోజుకు నేరాలు పెరిగి పోతున్నాయి.ఒంటిపై ఉన్న ఆభరణాలు తస్కరించడం, కొన్నిసార్లు చంపేసి లాక్కుపోతున్న పరిస్థితులు పెరిగి పోతుండడంతో కొత్తగా 9 క్యారెట్ బంగారు ఆభరణా లను దించాలని కేంద్రం ఆలోచి స్తోంది. ఇది వచ్చే ఏడాదిలోగా కార్యరూపం దాల్చే అవకాశం ఉంది.వాస్తవానికి ఇప్పుడు ప్రతిఒక్కరూ 22 క్యారెట్ విభాగం లో 916 హాల్ మార్క్ ఆభరణాలే వినియోగిస్తున్నారు. ఇందు లో 91.67 శాతం బంగారం ప్యూరిటీ ఉంటుంది. 8.33 శాతం కాపర్, సిల్వర్ కలుపుతారు. 22 క్యారెట్ల బంగారం గ్రాము ప్రస్తుతం రూ.7,100కు ఎగబాకి కొనలేని పరిస్థితులు తలెత్తా యి.దీంతో కొత్తగా 9 క్యారెట్‌తో బంగారు ఆభరణాలను కేం ద్రం దించబోతోంది.ఇందులో బంగారం కేవలం 37.5 శాతమే ఉంటుంది. 42.5 శాతం సిల్వర్, 20 శాతం కాపర్ ఉంటుంది. ఇతర లోహాలు ఎక్కువ మోతాదులో కలపడం వల్ల 9 క్యారె ట్ బంగారం ధర తులం రూ.20 వేలకే వచ్చేయనుంది. అంటే 22 క్యారెట్ అయితే తులం రూ.71 వేలు ఉంది. తద్వా రా 9 క్యారెట్ బంగారానికి డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. 9 క్యారెట్‌లో పసిడి తక్కువగా కలుస్తుంది కాబట్టి అంతగా ఆకర్షణీయంగా కనిపించక పోవచ్చనే వాదన ఉంది. మరోపక్క చాలా మంది బంగారాన్ని పెట్టుబడి సాధనంగా చూస్తారు కాబట్టి దీనిపై ఎంతవరకు మొగ్గుచూపుతారనేది చూడాలి.'తరుగ'ని దోపిడీ.. మజూరీతో బేజారు బంగారం వస్తువులు, ఆభరణాల కొనుగోలులో కాస్త మాయ ఉంటుంది. తరుగు, మజూరీలో కొందరు వర్తకులు ఎంతో కొంత బురిడీ కొట్టిస్తుంటారు.

## జై భీమ్ ఎమ్మార్పీఎస్

# నూతన కమిటీ ఎన్నిక



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 29 (నవభూమి):** జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామంలో జరిగిన సమావేశంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నుకున్నారు.నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప మాదిగ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా నందవరం మండలం పూలచింత గ్రామంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీకి ముఖ్య అతిథులుగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగ పాల్గొన్నారు. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా పోతురాజు భాస్కర్ మాదిగ,గ్రామ ఇన్చార్జి పరం పోగు ఇర్మియ మాదిగ, గ్రామ గౌరవ అధ్యక్షుడు పరంపోగు నాగన్న మాదిగ, గ్రామ ఉపాధ్యక్షుడు పెద్ద ఈరన్న మాదిగ,గ్రామ ప్రధాన కార్యదర్శి బడాయి నరసింహులు మాదిగ, పరం పోగు యువరాజు మాదిగ,నాగరాజు,బుజ్జన్న, పోతురాజు దావీదు, యేసురాజు, పోతురాజు, ప్రదీప్,పోతురాజు జార్జి, పోతురాజు మల్లికార్జున, ఉల్లిగడ్డలు చంటి,ఉల్లిగడ్డలు శాంతిరాజు మాదిగలను వీరిని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ యువతరంతో గ్రామ, మండల, తాలూకా, డివిజన్, జిల్లా,రాష్ట్ర కమిటీలను ఏర్పాటుచేసి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, చట్టాల పైన అవగాహన కల్పిస్తూ లిజై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ లక్ష్యం ప్రతి చేతికి రాజ్యాంగాన్ని అందించి, ప్రశ్నించే తత్వాన్ని నేర్పిస్తూ, బడుగు, బలహీన వర్గాలను చైతన్య పరుస్తూ, మా వాడలో మా రాజ్యాన్ని తీసుకోవస్తు రాజ్యాధికారనికి నాంది పలకడం తథ్యం అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కన్వీనర్ మణికుమార్, నందవరం మండల అధ్యక్షులు శావల బుజ్జి బాబు మాదిగ, నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం నాయకులు పరం పోగు సురేష్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూల చింత గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి తెదేపా అండగా ఉంటుంది: ఎమ్మెల్యే బీవీ

### ఆర్థిక సాయం చేసి భౌతికయానికి నివాళలర్పించిన తెదేపా నాయకులు



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 29 (నవభూమి):** నందవరం మండల పరిధిలోని హాలహార్వి గ్రామంలో టిడిపి కార్యకర్త భాస్కర్ చెల్లెలు మంజుల (45) అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా బీవీ జయనాగేశ్వర రెడ్డి చరవాణిలో సంప్రదించి మృతి చెందిన కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని తెలిపారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ తెదేపా ఎస్సీసెల్ అధ్యక్షులు దావీదు,మాజీ సర్పంచ్ దాసు లు మృతిచెందిన మంజుల భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మరణించిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభుదాస్,ఆంద్రయ్య,గాలి శాంసోన్, సల్మోన్,ఎసన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి గుర్రం జాషువా జయంతి



**వినుకొండ** నర్సరావుపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మహాకవి గుర్రం జాషువా జయంతి సభలో నన్ను ఆత్మీయంగా సత్కరించారు.. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.కాకాని సుధాకర్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...28.9.2024,..
కవి కరీముల్లా, వినుకొండ

## ఉచిత చెట్ల పంపిణీ

**పెద్దపంజాణి నవభూమి సెప్టెంబర్ 30** పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని రాజు పల్లి పంచాయతీ చెందిన కమ్మినయనపల్లి గ్రామానికి చెందిన మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాప్ రెడ్డి తమ సొంత గ్రామంలో ఉచితంగా 50 నిమ్మ చెట్లు పంపిణీ చేశారు బాను ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్టు నాటడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది అని తెలియ జేశారు అలాగే నిమ్మచెట్టు పొలంలో పెంచుకోవడం వలన ఇంటి అవసరాలకు నిమ్మకాయలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంజునాథ రెడ్డి, నాగరాజ్ యాదవ్, గణేష్, మునీంద్ర , ఆది, వేణు గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజారెడ్డి దాన, బాలాజీ, జగదీష్.గ్రామస్తులు పాల్గొన్నారు



## చెరుకు రైతులు ఆశలు నెరవేర్చని మహాజన సభ



**మాడుగుల సెప్టెంబర్ 30 నవభూమి** చోడవరం,(గోవాడ) మహజన సభ చెరుకు రైతులు ఆశలు నెరవెర్చలెక పోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పెర్కోన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 న గోవాడ చక్కెర కర్మాగారం లో ప్రతి ఏడాది సభ్యులతో నిర్వహించిన మహాజన సభ ఈసంవత్సరం కూడా జరిగిందని తెలిపారు. సభలో ఎటువంటి హామీలు ఇవ్వక పోవడంతో రైతుల ఆశలను ఆవిరి చేసినట్లు అయ్యిందని తెలిపారు. మధ్యాహ్నం ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎస్ నాయుడు ఆధ్వర్యంలో చోడవరం, మాడుగుల నియోజక వర్గాలకు చెందిన ప్రజా ప్రతి నిధులు భారీగా రైతులతో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారని తెలిపారు.కాని ప్రయోజనం శూన్యమన్నారు.ఫ్యాక్టరీ లో చాలా అవక తవకులు జరుగుతున్నాయని 2010 నుండి జరిపిన లావా దేవీలపై సిబిఐ చేత ధర్యాప్తు జరిపించాలని రైతులు డిమాండ్ ను ఈ ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫ్యాక్టరీ పర్సనల్ ఇన్చార్జి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ రానున్న సీజన్ లో చెరుకు పంటకు మద్దతు ధర టన్నుకు రూ 3151లుగా కేంద్రం నిర్ణయించింద ని తెలిపారని కానీ ఇది రైతులకు ఏ మూలకు సరిపోదని తెలిపారు.అయితే రైతులు చెల్లించ వలసిన చెరుకు బకాయిలు గాని కార్మికులకు చెల్లించ వలసిన వేతన బకాయిలు, గ్రాట్యుటీ, జమ చేయ వలసిన పిఎఫ్ బకాయిలపై స్పష్టత ఇవ్వక పోవడం దుర్మార్గమన్నారు. చెరుకు మద్దతు ధర టన్నుకు రూ.4000 ఇస్తామని కూటమి నాయకులు చెప్పారని ఇప్పుడు రైతులు పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.రైతులకు ఉచితంగా చెరుకు విత్తనం, ఎరువులు ఇప్పించి ప్రోత్సహిస్తేనే ఫ్యాక్టరీ మనుగడ ఉంటుందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రూ.89 కోట్ల నిధులు ఫ్యాక్టరీకి ఇచ్చిందని తెలిపారు.ఇంకా రైతులకు చెల్లించ వలసిన చెరుకు బకాయిలు టన్నుకు రూ. 419.75 పైసలు వారం రోజులు లోగా ఇప్పించాలని, మద్దతు ధర రూ 3151 ప్రకటించినందున దానికి ప్రభుత్వ సహకారంగా మరో రూ.900 వచ్చేటట్లు చేయాలని డిమాండ్ చేసారు.సిబిఐ విచారణ జరిపించాలని, మహాజన సభలో రైతులు కార్మికుల బకాయిల పై స్పష్టత ఇవ్వాలని కోరారని కనీసం పట్టించుకో లేదన్నారు.చెరుకు మద్దతు ధర ఇవ్వక పోవడమే కాకుండా సంవత్సరాలు తరబడి పిఎఫ్ డబ్బులు కట్టక పోవడం చాలా దారుణమని పేర్కొన్నారు.ఫ్యాక్టరీలో అవినీతి రాజ్యమేలుతుందని గతంలో చాలాసార్లు అధికారులు విచారణ జరిపినా చర్యలు తీసుకోక పోవడంతో అవినీతి దారుణంగా పెరి గిపోతుందని తెలిపారు.రిటైర్డ్ అయిన కార్మికులకు పిఎఫ్ గ్రాట్యూటీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ ప్యాక్టరి దొంగలను కాపాడే ఫ్యాక్టరీగా ఉందని రైతులను ఆదుకోనె ప్యాక్టరిగా లెదన్నారు. కార్మికులు, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు.ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హమి ని అమలు చేయాలని ప్యాక్టరి ని ఆదునికరించాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## సమ సమాజ స్థాపనకు విద్యార్థులు ఉద్యమించాలి

◆ పిడిఎస్‌యు స్వర్ణోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షులు భూషణం




**అమలాపురం (నవభూమి)** నేటి విద్యార్థులుగా రేపటి భావి భారత పౌరులుగా సమాజంలో జరుగుతున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా అవినీతి అన్యాయాలను ఎదిరించి ఉత్తమ పౌరులుగా సమసమాజాన్ని నిర్మించాలని శాస్త్రీయ విద్యాసాధనకు ఉద్యమించి దేశాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఈ భూషణం పిలుపునిచ్చారు విద్యార్థి సంస్థలపై నిరంతరం పోరాటాలు చేస్తూ అనేకమంది విద్యార్థి అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిస్తున్న పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకొని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో ఆదివారం సాయంత్రం అమలాపురం మద్దాలవారి పేట కళాశాల హాస్టల్ లో స్వర్ణోత్సవ సభ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు భూషణం మాట్లాడుతూ 50 సంవత్సరాల కాలంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తూనే అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ నేటికీ పోరాట బాటలో నడుస్తుందని సంఘ వ్యవస్థాపకుడు ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి జంపాల ప్రసాద్ శ్రీపాద శ్రీహరి రంగవల్లి లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల ఆశయాల బాటలో జాతీయ ఉద్యమ పోరాట వీరులు భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వారి స్ఫూర్తితో మెరుగైన సమాజం కోసం పోరాటం చేస్తుందని అన్నారు నేటి ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని డబ్బు ఉన్నవాడికి విద్య అన్న చందంగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు నేటి విద్యార్థులు చదివే క్రమంలో సమస్యలపై ఉద్యమించాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం బలోపేతం చేసి శాస్త్రీయ విద్యాసాధనకు సమసమాజ స్థాపనకు నూతన ప్రజాస్వామ్య విప్లవంకై పోరుబాట పట్టాలని గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమించి మహిళల రక్షణకు రాజ్యాంగ పరిరక్షణకు నిరుద్యోగతను నిర్మూలించి ఉద్యోగ ఉపాధి అవకాశాల కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరావు మాజీ విద్యార్థి సంఘ నాయకులు పాలమూరి మోహన్ బాబు ముత్తా బత్తుల శ్రీనివాసరావు విప్పర్తి దుర్గాప్రసాద్ బూసి ప్రతాప్ కుమార్ తదితరులు మాట్లాడారు అనంతరం అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కర్కశంగా..కుక్కేసి!

ఇచ్ఛాపురం -నవభూమి: ఇచ్ఛాపురం మండలం కేదారిపురంలో ఇటీవల పశువులు అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగారు. అక్రమంగా తరలించేందుకు వ్యాన్‌లో సిద్ధంగా ఉన్న 23 పశువులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని పల్నాడు జిల్లాకు తరలిస్తున్నట్టు తెలిసింది. ఇటీవల కంచిలి నుంచి అక్రమంగా తరలిస్తున్న 44 పశువులను పోలీసులు పట్టుకున్నారు. జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా వాహనాలు కనిపించడంతో పోలీసులు తనిఖీ చేశారు. పశువుల తరలింపునకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో కబేళాలకు తరలిస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. అనంతరం వాటిని గోశాలకు తరలించారు. ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట జంక్షన్ వద్ద పోలీసులకు ఇటీవల 23 పశువులు పట్టుబడ్డాయి. జిల్లాలోని ఓ సంతలో పశువులను కొనుగోలు చేసి.. నరసన్నపేట నుంచి కొత్తవలస తరలిస్తుండగా వాటిని పట్టుకున్నారు. ఈ నెల 16న బరంపురం నుంచి విశాఖపట్నానికి పశువులను అక్రమంగా తరలిస్తున్న లారీని మడపాం టోల్‌గేట్ వద్ద సోమవారం పోలీసులు పట్టుకున్నారు. 34 గేదెలను కబేళాకు తరలిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీ చేసి లారీని పట్టుకుని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న గేదెలను విజయనగరం జిల్లా కొత్తవలస గోశాలకు తరలించారు. ఈ నెల 20న రాత్రి నరసన్నపేట మండలం జమ్ము జంక్షన్ వద్ద పశువులు తరలిస్తున్న వ్యాన్ పట్టుబడింది. జలుమూరు మండలం నారాయణవలస సంత నుంచి 31 పశువులను తరలిస్తుండగా నరసన్నపేట పోలీసులు పట్టుకున్నారు. వీటిని విజయనగరం జిల్లా అలమండకు తరలిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. వ్యాన్‌డ్రైవర్‌ను అరెస్టు చేసి.. వాహనాన్ని సీజ్ చేశారు. ఆ మూగజీవాలను కొత్తవలసలోని గోశాలకు తరలించారు...ఇలా జిల్లా నుంచి పెద్ద మొత్తంలో పశువులు ఇతర ప్రాంతాల్లోని కబేళాలకు తరలిస్తున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జాతీయ రహదారులను కేంద్రాలుగా చేసుకొని తరలిస్తున్నట్టు సమాచారం. ప్రధానంగా కవిటి మండలం కొజ్జిరియా, రాజపురం, తొత్తిడిపుట్టుగ, శిలగాం, నర్తుపుట్టుగ తదితర గ్రామాల నుంచి పశువులు తరలిపోతున్నాయి. కొనుగోలుదారుల విషయం అసలు బయటకు తెలియదు. రైతుల రూపంలో గ్రామాల్లోకి వస్తారు. ముఖరాంపురంతో పాటు మిగతా సంతల్లో రైతుల నుంచి పశువులను




కొనుగోలు చేస్తారు. వాటిని జాతీయ రహదారి సమీపంలో ఖాళీ ప్రదేశాల్లో ఒక దగ్గరకు చేర్చుతారు. రాత్రిపూట లారీలు, ఇతర వాహనాల్లో కుక్కి తరలిస్తుంటారు. మరికొందరైతే కంటైనర్లలో రహస్యంగా తరలించుకుపోతారు. వారపు సంతల నుంచే..జిల్లాలో వారపు సంతలు అధికం. లావేరు మండలం బుడుమూరు, రణస్థలం మండలం రావాడ, జలుమూరు మండలం నారాయణవలస, ఆమదాలవలస మండలం చింతాడ, కంచిలి మండలం అంపురం, ముఖరాంపురంలో ప్రతీ వారం ఏదో ఒకరోజు సంతలు జరుగుతుంటాయి. వీటికితోడు ఒడిశాలోని పర్లాకిమిడి, చీకటి ప్రాంతాల్లో సైతం సంతలు ఉన్నాయి. ఇక్కడ వారంవారం లక్షలాది రూపాయల పశు విక్రయాలు జరుగుతుంటాయి. సాధారణంగా రైతులు వ్యవసాయ పనుల కాలంలోనే పశువులను పెంచుకుంటారు. పాలు ఇచ్చిన సమయంలో పాడి పశువులను పెంచుతారు. వ్యవసాయంలో యాంత్రీకరణ వచ్చిన తరువాత పశువుల పెంపకం తగ్గింది. క్రమేపీ పశువులను రైతులు విక్రయిస్తున్నారు. దీంతో దళారులు రంగ ప్రవేశం చేసి రైతుల రూపంలో వాటిని కొనుగోలు చేస్తున్నారు. కబేళాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కానరాని నిబంధనలు పశువుల తరలింపు, రవాణాకు అనుమతి పత్రాలు తప్పనిసరి. సుదూర ప్రాంతాలకు వ్యవసాయ పనుల నిమిత్తం, పాడి అవసరాలకు తరలిస్తున్నామని ధ్రువీకరిస్తూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నుంచి అనుమతి తీసుకోవాలి. వాహనాల విషయంలో సైతం నిబంధనలు పాటించాలి. పశువులు ఎక్కడానికి, దిగడానికి వాహనాలు అనువుగా ఉండాలి. గాలి, వెలుతురు ఉండేలా చూడాలి. వైద్య కిట్లు వాహనంలో అందుబాటులో ఉండాలి. సుదూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నట్టు అయితే పశుగ్రాసం ఉంచాలి. అవి నిల్చునే వెసులబాటు ఉండాలి. కానీ జిల్లాలో ఇవేవీ పాటించిన దాఖలాలు లేవు. రవాణా విషయంలో కనీస స్థాయిలో కూడా నిబంధనలు పాటించడం లేదు. ఒకే వాహనంలో 40 నుంచి 50 పశువులను కుక్కి తరలిస్తున్నారు. దారిపొడవునా కనీసం వాటికి ఆహారం వేయడం లేదు. దీంతో ఆకలి, దప్పికతో అలమటించే పశువులు మార్గ మధ్యలో మృత్యువాతపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు, పశుసంవర్ధక శాఖ, ఇతర అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మూగజీవాలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. తనిఖీలు ముమ్మరం..జాతీయ రహదారిపై తనిఖీలు ముమ్మరం చేశాం. పశువులు తరలించే వాహనాలను తనిఖీ చేస్తున్నాం. అన్నిరకాల అనుమతులు, వ్యవసాయ పనుల నిమిత్తం తరలిస్తున్నారని తేలాక విడిచిపెడుతున్నాం. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను నిలిపివేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలపై సైతం దృష్టిపెట్టాం.

## నూతన ఎస్సై రాజేష్‌కు అభినందనలు తెలియజేసిన టిడిపి నాయకులు



ఉప్పలగుప్తం (నవభూమి)ఉప్పలగుప్తం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చలమల రాజేష్ ను ఆది వారం ఎన్ కొత్తపల్లి తెలుగుదేశం గ్రామ పంచాయతీ నాయకులు మర్యాదపురం కలిసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లంకె శ్రీనివాస్ సీనియర్ నాయకులు మల్లాది వెంకటరమణ,టిడిపి యువ నాయకుడు ధోని పాటి అశోక్ , అర్ధాని శ్రీను, ఆకులు రాంబాబు, ఓలేటి తాతాజీ.,అర్ధాని ధర్మారావు. లంకె భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## ఫుడ్ బాల్, మౌనిక హాకీ రేవతి దివ్యభాను ఎంపిక పై విద్యా కమిటీ, స్కూల్ యాజమాన్యం హర్షం





ఉప్పలగుప్తం (నవభూమి) పల్నాడు జిల్లా వినుకొండ లో జరుగుతున్న యు 17 ఫుట్ బాల్ పోటీలకు ధోనిపాటి మౌనిక ఎంపిక అయ్యింది. గొల్లవిల్లి లో 10 వ తరగతి చదువుతున్నది. ఫుట్ బాల్ ఓనర్ 17 ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు సెలెక్ట్ అయ్యింది. అదే పాఠశాల విద్యార్థి నూకల రేవతి దివ్య భాను. గొల్లవిల్లి లో 10 తరగతి చదువుతున్నది. హాకీ ఓనర్ -17 ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు సెలెక్ట్ అయ్యారు వీరిని ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఓలా సత్యనారాయణ, సర్పంచ్ జొన్నాడ దర్గా చిన్ని, ఎంపీటీసీ ధోనిపాటి బాలమ్మ,మరియు కమిటీ సభ్యులు, హెచ్ఎం లంక రాణి, అంబేద్కర్ కోనసీమ రైస్ మిల్ అసోసియేషన్ దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అరిగిన వెంకట ముసలయ్య, ఎం సీతారాములు, సలాది నాగరాజు, చీకట్ల ఏసు, గుత్తల సుభాష్ చంద్రబోస్, గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోలకోటి పనింద్ర, పీఈటీలు, తదితరులు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## క్రీడలతో సెల్‌ఫోన అడిక్షన దూరం

అనంతపురం -నవభూమి: విద్యార్థులు క్రీడలపై దృష్టి సారిస్తే.... సెల్‌ఫోన అడిక్షన దూరం అవుతుం శ్రీచైతన్య పాఠశా లల ఏజీ ఎం సుబ్బా రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కమ్మభవన సమీపంలోని శ్రీచైత న్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం స్పోర్ట్స్ డేని ఘనంగా నిర్వహిం చారు. ఏజీఎం ముఖ్యఅతిథిగా హాజరై ఒలంపిక్ జ్యోతి వెలిగించి, స్పోర్ట్స్ డేను ప్రారంభించారు. అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడు తూ... మానసిక ఒత్తిడిని జయించాలన్నా...మానసిక ఉల్లాసం కలగాల న్నా...క్రీడలు ఎంతో ముఖ్యమని సూచించారు. అనంతరం పలు క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, సతీష్‌కుమార్, ఇతరులు రాధాకృష్ణ, రవిరాజ్, విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు మెచ్చేలా మధ్యాహ్న భోజనం

కృష్ణలంక, -నవభూమి: "ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మెనూను విద్యార్థులు మరింత మెచ్చేలా, ఇష్టపడేలా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త మెనూ రూపకల్పనలో పోషకాలతో పాటు విద్యార్థుల ఇష్టాఇష్టాలనూ పరిగణనలోకి తీకుంటాం." అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సృజన అధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కార్యక్రమంపై వర్క్‌షాపు నిర్వహించారు. ప్రస్తుతం అమలవుతున్న మెనూలో చేయాల్సిన మార్పులపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల చైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రస్తుతం అమలవుతున్న మెనూలో హాట్ పొంగల్, సాంబార్ బాత్‌ను ఈ ప్రాంత పిల్లలు ఇష్టపడటం లేదని గుర్తించినట్లు తెలిపారు. ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లు, పోషకాలకు, పిల్లల ఇష్టానికి ప్రాధాన్యమిస్తూ, మెనూలో మార్పులు చేసేందుకు ప్రభు త్వం సిద్ధమైందని తెలిపారు. మండల, జిల్లాస్థాయిలో భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుని, వీటి ఆధారంగా నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు కలె క్టర్ తెలిపారు. డీఈవో యూవీ సుబ్బారావు, ఏడీ (మిడ్ డే మీల్స్) కేవీఎన్ కుమార్, న్యూట్రిషనిస్టు డాక్టర్ సుష్మ పాల్గొన్నారు.



# 3 -12 వరకు శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సావాలు

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

## ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఒట్టూరు సురేంద్ర యాదవ్





**నెల్లూరు,సెప్టెంబర్ 29,(నవభూమి)::** నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రుల ఉత్సావాల ఏర్పాట్ల పై ఆర్.డి.ఓ,వివిధ శాఖల అధికారులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.19 మందితో ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఒట్టూరు సురేంద్ర యాదవ్ నియమించారు. 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రుల ఉత్సావాల వాల్ పోస్టర్లను నూతన ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవ కమిటీని ఒక హొదాగా తీసుకోకుండా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు.నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ ఉత్సవాలు అద్భుతంగా,మహాద్భుతంగా జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరాలయంలో సుదర్శన హొమం

**అనంతపురం –నవభూమి:** చిత్తశుద్ధి లేని వారిని టీటీడీ బోర్డు చైర్మన్లుగా నియమించడంతోనే కల్తీ లడ్డూ ఘటనలతో అపవి త్రాలు జరుగుతున్నాయని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ మండిపడ్డారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, జనసేన అదినేత పవనకళ్యాణ్ శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిందన్న నేపథ్యంలో చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మ ద్ధతుగా టీసీ వరుణ్ ఆ పార్టీ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీరవికుమార్, రాయలసీమ ప్రాంతీయ మహిళ కన్వీనర్ పెండ్యాల శ్రీలత, నగర అధ్యక్షుడు పొదిలి బాబురావుతో కలిసి శ్రీనివాస నగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హొమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, నాయకులు కిరణ్‌కుమార్, ముప్పూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పీఏసీఎస్‌ల ప్రక్షాళన




**నరసన్నపేట–నవభూమి:** వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. జిల్లాలో రైతులు సభ్యత్వంగా ఉండే ప్రాథమిక సహకార సంఘాల (పీఏసీఎస్) ప్రక్షాళనపై దృష్టి సారించింది. సంఘాల్లో కొందరు బినామీ పేర్లతో ప్రభుత్వ పథకాలను పొందుతున్నారు. అర్హులకు అన్యాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పీఏసీఎస్‌ల్లో సభ్యత్వం ఉన్న రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఉమ్మడి జిల్లాలో 49 సహకార సంఘాలు ఉన్నాయి. వీటి వ్యవహారాలన్నీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అజమాయిషీలోనే నడుస్తున్నాయి. ఆ సంఘాల పరిధిలో 25 బ్యాంకుల ద్వారా సంఘాల్లో ఉన్న రైతులకు రుణాలు అందిస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో సహకార సంఘాల్లోని 1,43,257 మంది రైతులు డీసీసీబీ ద్వారా రుణాలు తీసుకున్నారు. అయితే ఏ సంఘంలోనూ సభ్యుల పూర్తి వివరాలు అందుబాటులో లేవు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. బోగస్ సభ్యత్వాలను తొలగించేలా ప్రక్షాళన చేపడుతోంది. పీఏసీఎస్‌ల్లో సభ్యుల వివరాలను సేకరించే బాధ్యతను ఎంపీడీవోలకు అప్పగించింది. సభ్యుల జాబితాలను ఎంపీడీవోలకు పంపి సచివాలయ ఉద్యోగుల ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. జాబితాలో కొంతమంది సభ్యుల వివరాలు దొరకడం లేదని చెబుతున్నారు. చాలా కాలం కిందట చనిపోయిన వారు కూడా సభ్యులుగా కొనసాగుతున్నట్లు గుర్తించారు. రైతులకు సంబంధించిన భూముల వివరాలు కూడా నమోదు కాలేదు. ఆధార్ నెంబర్లు కూడా దొరకడం లేదని క్షేత్రస్థాయిలో గుర్తించారు. పాసుపుస్తకాల నెంబర్లు, ఖాతా నెంబర్లు కూడా తెలియకుండానే కొందరికి రుణాలు మంజూరు చేసినట్టు తెలుస్తోంది. సంఘాల్లో రుణాలను ఎవరు తీసుకున్నారనే వివరాలపై స్పష్టత కరువైంది. గతంలో సహకార సంఘాల ఎన్నికల సమయంలో గడుపు ముగిసేనాటికి రెండు మూడు రోజుల ముందు ఎడాపెడా సభ్యత్వాలను నమోదు చేయడమే ఈ గందరగోళానికి కారణమని తెలుస్తోంది. అధ్యక్ష పదవులను ఆశించేవారు సభ్యుల తరపున తామే రూ.350 వంతున సభ్యత్వ రుసుం చెల్లించడం ఈ అనర్థానికి ప్రధాన కారణంగా సిబ్బంది చెబుతున్నారు.ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు పీఏసీఎస్‌ల్లో సభ్యత్వం ఉన్న రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని పీఏసీఎస్ సీఈవోలు రైతులకు ఆదేశించారు. మరోవైపు ఏఏ ప్రాథమిక సహకార సంఘంలో ఎంతమంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వారి ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు సేకరించి.. ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ –కేవైసీ చేయించుకోవాలని లేదంటే సభ్యత్వాలను తొలగిస్తామని ఆయా సంఘాల సీఈవోలు రైతులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ప్రాథమిక సహకార సంఘాలకు రాకుండా గతంలో పక్కదారి పట్టేవి. ఇలాంటి అక్రమాలకు ముకుతాడు వేసేందుకు రైతులు ఈ –కైవైసీ ఆధారంగా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయనున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడంతో.. ప్రభుత్వం రాయితీపై ఇచ్చే యాంత్రీకరణ ఉపకరణాలు కూడా అర్హులైన రైతులకు అందనున్నాయి.11ఏళ్ల కిందట ఎన్నికలు పీఏసీఎస్‌లకు 2013 ఫ్రిబవరిలో ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 2018లో నిర్వహించాల్సి ఉన్నా కొద్దినెలల్లోనే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అవి వాయిదా పడ్డాయి. అప్పటి టీడీపీ ప్రభుత్వం అధికారులను పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించింది. అనంతరం వైసీపీ పాలనలో త్రీమెన్ కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులను పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించి కొనసాగించారు. ఈ కమిటీల నియామక గడువును ప్రతి ఆరునెలలోకసారి పొడిగిస్తూ నెట్టుకొచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో త్రీమెన్ కమిటీలు రాజీనామ చేశారు. దీంతో ప్రభుత్వం అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించింది. ప్రస్తుతం సొసైటీల్లో సభ్యత్వాల ప్రక్షాళన చేపడుతోంది. త్వరలో పీఏసీఎస్‌లకు ఎన్నికలు

# నూతన మద్యం పాలసీని సవరించాలి

**చల్లపల్లి, –నవభూమి:** అక్టోబరు ఒకటో తేదీ నుంచీ అమల్లోకి రానున్న నూతన మద్యం పాలసీని సవరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి డిమాండ్ చేశారు. చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో శనివారం మహిళా సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం షాపుల సంఖ్య, సమయం కుదించాలని కోరారు. మద్యపానం వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. అన్ని అనర్థాకలు కారణమైన మద్యాన్ని నిషేధించకపోగా మరింత ఎక్కువ ఆదాయం వచ్చేలా దుకాణాలు పెం చటం, రూ.99కే క్వార్టర్ సీసా అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయిం చటం దారుణమని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలపై జరుగు తున్న అఘాయిత్యాలకు మూలకారణమైన మద్యాన్ని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకోవటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం షాపులు పెంచటం, ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వడం, లైసెన్సు ఫీజుల ద్వారా ప్రభుత్వానికి రెండు వేల కోట్ల ఆదాయం వస్తోందని, మద్యమే ప్రధాన ఆదాయవనరుగా భావిస్తూ పేదల జీవితాల్లో ప్రభుత్వం మరింత చీకటి నింపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన మద్యం ప్రజల ప్రాణాలు తీయదా అని ప్రశ్నించారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపాలని, ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8గంటల వరకే షాపులకు అనుమతివ్వాలని సూచిం చారు. కొత్త మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతి రోజు మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో భారీ నిరసనలు చేపడతామన్నారు. మహిళా సమాఖ్య నేతలు పెద్ద నిర్మల, శైలజా బాల, విజయ, సలోమి, గుత్తికొండ జ్యోతి, కంచర్ల ప్రభుకుమారి, వేములపల్లి నాగేంద్రమ్మ, రాధిక, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, రైతుసంఘం రాష్ట్ర నేత హను మానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, సీపీఐ గన్నవరం నియో జకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు పాల్గొన్నారు.



## భక్తుల మన్ననలు పొందేలా ఏర్పాట్లు ఆర్డీవో సుదర్శన్ దొర



**కోటబొమ్మాళి:-నవభూమి:** శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల మన్ననలను పొందేలా ఏర్పా ట్లు చేయాలని ఆర్డీవో సుదర్శన్ దొర ఆదేశించారు. అక్టోబరు ఒకటి నుంచి మూడో తేదీ వరకు నిర్వహించనున్న అమ్మవారి జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆలయ ఆవరణలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, కార్మికులను బృందాలుగా ఏర్పాటు చేసి ఒక్కో బృందానికి ఒక్కో అధికారిని పర్యవేక్షకుడిగా నియ మించాలన్నారు. దేవాలయంతో పాటు గ్రామమంతా పరి శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికా రులకు సూచించారు. క్యూలైన్లలో పెద్దలకు తాగునీరు, పిల్లల కు పాలు ఇచ్చేలా ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల ఫైర్, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ కె.శ్రీనివాసరావు, ఈవోపీ ఆర్డీ బి.రామారావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ట్రాన్స్‌కో ఏఈ జి.సురేష్, ఎస్ఐ సత్య నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్య, ఆలయ ఈవో రాధా కృష్ణ, టీడీపీ నేతలు బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారులకు ఆహ్వానం..అక్టోబరు ఒకటి నుంచి మూడో తేదీ వరకు జరగనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ ఈవో వాకచర్ల రాధాకృష్ణ, కమిటీ సభ్యులు అధికారులు, ప్రజా ప్రతి నిధులకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఈ మేరకు శనివారం కోటబొమ్మాళి, నరసన్నపేట జూనియర్ సివిల్ న్యాయాధికారులు బీఎంఆర్ ప్రసన్నలత, హరిప్రియకు ఆహ్వాన పత్రికలు అందించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కింజరాపు అచ్చెన్నా యుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం నింపేలా జాషువా రచనలు

**పాతపట్నం:-నవభూమి:** సామాజిక అసమాన తలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా గుర్రం జాషువా తన రచనలు చేశారని పలువురు వక్తలు అన్నారు. స్థానిక ప్రభు త్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషు వా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ప్రిన్సిపాల్ డా.కణితి శ్రీరాములు మాట్లాడుతూ.. నాటి సామాజిక స్థితిగ తులను ప్రతిబింబిస్తూ జాషువా రాసిన రచనలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో వైస్‌ప్రిన్సిపాల్ డా.కె.చక్రపతి, అధ్యాపకులు డా.దార్లపూడి శివరామకృష్ణ, హనుమంతరావు నాయక్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.నవయుగ కవి చక్రవర్తి జాషువా సంతబొమ్మాళి: తెలుగు కవుల్లో నవయుగ చక్రవర్తిగా కీర్తిపొందిన మహనీయుడు గుర్రం జాషువా అని డీజీపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.వీరభద్రరావు అన్నారు. శనివారం జాషువా జయంతిని పాఠశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జాషువా గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్ మహల్ తదితర రచనలు చేసి కీర్తి పొందారన్నారు. వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.




## వర్తకులకు ప్రభుత్వ పరంగా

# సహకరిస్తాం

**రాజమహేంద్రవరం -నవభూమి:** వర్తకులకు ప్రభుత్వపరంగా సహకరిస్తామని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తిలక్‌రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్తకుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చాంబర్ ఎన్నికలకు వెళ్లకుండా ఏకగ్రీవం చేసేందుకు తన వం తు కృషిచేశానన్నారు. వర్తక పెద్దలు సహకరించారన్నారు. ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాకారం తాము అందిస్తామన్నారు. జనసేన నగర ఇంచార్జీ అనుశ్రీ సత్యనారాయణ, బీజేపీ నగర అధ్యక్షుడు బొమ్ములదత్తులు మాట్లాడుతూ జాంపేట బ్యాంక్‌లను ఏకగ్రీవం చేసి ఇంతటి ఘనత సాధించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును అభినందించారు. నూతన అధ్యక్షుడు తవ్వా రాజా మాట్లాడుతూ తమ ప్యానల్ ఏకగ్రీవం కావడానికి సహకరించిన పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు మాట్లాడుతూ వర్తకులు అనేవారు విడిపోయివుండకూడద న్నారు. నూతన పాలక మండలి సభ్యులు ఒంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్ ,ఆకుల శ్రీనివాస్, తోట లక్ష్మినారాయణ(కన్నా), అల్లంకి నాగేశ్వరరావు, భేరూలాల్ జైన్, దొండపాటి జయసింహా, యెక్కల వీరనాగేశ్వరరావు, మండవల్లి సత్యనారాయణ, కొండ్రెడ్డి సత్యనారాయణమూర్తి, మునగ రమేష్, సలాది సుభ్రహ్మణ్యం, తాడి సత్యనారాయణ పాల్గొన్నారు.బాబాయిని చంపినప్పుడు ఏమైంది నీ మానవత్వం తిరుపతికి వెళ్లాడానికి ఏవేవో కారణాలు చెబుతూ నీ మతం మానవత్వం అని పెద్దగొప్పగా మాట్లాడిన జగన్ అతని బాబాయిని చంపినప్పుడు ఆ మానవత్వం ఏమైందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేక జగన్ తిరుమల వెళ్లలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అల్లర్లకు జగన్ వేసిన ప్లాన్ పారకపోవడంతో ఆగిపోయాడన్నారు. ప్రపంచ మేధావి రాజమహేంద్రవరంలో పర్యటించడం అద్భుతం



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి మహనీయుడు రాజమహేంద్రవరంలో పర్యటించడంతన దృష్టిలో ఒక అద్భుతమైన సంఘటన అని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం గోకవరంబస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహంవద్ద అంబేడ్కర్ పర్యటించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగాను, నవయువ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129 జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతి?థిగా హాజరయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాషువా చిత్రపటానికి నివాళులర్పి ంచారు. ప్రతియేట నిర్వహిస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సంఘం అ?ధ్యక్షుడు కోరుకొండ రంజీవి, తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్‌ల ను అభినందించారు. కార్యక్రమంలో కాశి నవీన్‌కుమార్, దారా యేసురత్నం, తాళ్ళురివిజయ్ కుమార్, జువ్వల రాంబాబు,మోతా నాగలక్ష్మి, కప్పల వెలుగు కుమారి, కోసూరి చండీప్రియ, మొకమాటి సత్యనారాయణ, ఇజ్జిన మదు, బొర్రచిన్ని, తురకల నిర్మల, పులిదిండిఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం క్వారీసెంటర్‌లో అజ్జరపు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. అంబేడ్కర్ విగ్రహానికి, కవి గుర్రం జాషువ జంయతిని పురస్కరించుకుని చిత్రపటానికి కమిషనర్ కేతన్‌గార్గ్ నివాళుల ర్పించారు. అనంతరం సుబ్బారావుపేటలోని ఆనందనిలయంలోని ఆనాథ బాలల హాస్టల్‌కు నగరపాలక సంస్థ ఉద్యోగులు కమిషనర్ 10 సీలింగ్ ఫ్యాన్లు, 10 ట్యూబ్‌లైట్లను అందించారు. తాడేపల్లి గణేశ్వరరావును కమిషనర్ సత్కరించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చూపుతున్న కారంగి హేమశ్రీ, తరంగిణీలకు కార్పొరేషన్ ఉద్యోగులు సహకారంతో రూ.5వేలు నగదు పురస్కారాలు అందించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ రాజమహేంద్రవరం అర్బన్: ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జీజీహెచ్‌కు వస్తున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని వెల్లడించారు. శనివారం రాజమహేంద్రవరం జీజీహెచ్‌ను ఆయన సందర్శించారు. అక్కడికి వచ్చిన రోగులు, ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్ని స్కానింగ్ మెషీన్లను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో గుండె పదిలం

**రాజమహేంద్రవరం,-నవభూమి:** ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ దురలవాట్లకు దూరంగా ఉంటూ వ్యాయామం చేయడం గుండెను కాపాడుతుందని ఎస్పీ నరసింహ కిషోర్ పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కిమ్స్ ఆస్పత్రి వైద్యులు, పోలీసుశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కిమ్స్ హాస్పటల్ నుంచి పుష్క రఘాట్ వరకూ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జీవనశైలిలో కొన్ని మా ర్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండొచ్చ న్నారు. దురలవాట్లకు స్వస్తిచెప్పి రోజుకు కనీసం గంటపాటు వ్యాయామం చేయ డం అలవాటుగా చేసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచవచ్చని ఎస్పీ చెప్పారు.

